GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 26-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ఇందిరమ్మ జీవిత భీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

- ం 18 నుంచి 59 ఏళ్లలోపు అర్హులైన సభ్యులకు రూ.5 లక్షల భీమా సౌకర్యం
- ం గంగిపల్లి అభివృద్ధికి రూ.3.57 కోట్ల రోడ్లు, రూ.80 లక్షల సీఎస్ఆర్ నిధులు
- ం జైపూర్ పవర్ ప్లాంట్‌లో గ్రామానికి చెందిన ఐదుగురికి తక్షణమే ఉద్యోగాలు
- ం పథకం నమోదు ప్రక్రియను ప్రారంభించిన మంత్రి వివేక్ ,కలెక్టర్ కుమార్ దీపక్



జైపూర్, నవంబర్ 25 (క్రైమ్ మిర్రర్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి అన్నారు. బుధవారం మండలంలోని గంగిపల్లి గ్రామపంచాయతీలో జీవిత భీమా నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎంపీడీవో శ్రీపతి బాపులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేకానంద మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి జీవిత భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. రేషన్ కార్డు ఆధారంగా కుటుంబంలోని 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన సభ్యులకు రూ.5 లక్షల జీవిత భీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో నామినీల వివరాలు, వాటాల కేటాయింపు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.

మిగతా 2లో

డెంగ్యూతో బాలుడి మృతి



అబిడ్స్, నవంబర్ 25 : గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని చాక్నావాడిలో అపరిశుభ్ర వాతావరణం, పారిశుధ్య సమస్యలతో డెంగ్యూవ్యాధికి గురైన ఐదేళ్ల బాలుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. చాక్నావాడిలో నివాసముంటూ ప్రై వేట్ ఉద్యోగం చేసుకునే ప్రేమ్‌రాజ్‌కు ఐదు సంవత్సరాల కుమారుడు కైరవ్ రాజ్‌కు ఈ నెల 23న జ్వరంగా రాగా దవాఖానకు తరలించి.. పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ అని తేలింది. దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం బాలుడు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కాగా.. నూతన ఉస్మానియా దవాఖాన నిర్మాణ పనులతో చాక్నావాడి ప్రాంతంలో డ్రైనేజీ పొంగిపొర్లి రోడ్డుపై నిలిచి పోవడం, చెత్త పేరుకు పోవడం వల్ల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారి దోమలు విజృంభిస్తున్నాయి. ఈ క్రమంలో బాలుడు దోమలతో డెంగ్యూబారిన పడి..మృతి చెందాడు. డెంగ్యూ బారిన పడి బాలుడు రాజ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఆల పురుషోత్తం రావు, వినోద్ యాదవ్, కోటి శైలేష్ కురుమ బస్తీని సందర్శించి బా లుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పంజాగుట్ట పీఎస్‌లో డీజీపీ తనిఖీ



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఏఐ ఆధారిత పోలీసుస్టేషన్‌గా పంజాగుట్ట పీఎస్ రూపుదిద్దుకుంటున్నది. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్, సిటీ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్ బుధవారం పంజాగుట్ట పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ కొనసాగుతున్న సాంకేతిక పనులను పరిశీలించారు. పైలట్ ప్రాజెక్టు కింద పంజాగుట్ట పీఎస్‌లోని అన్నిరకాల పోలీసింగ్ సేవలను అత్యాధునిక ఏఐ సాంకేతికతతో అనుసంధానించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, ఏఐ వ్యవస్థ ద్వారా వారి సమస్యలను సిబ్బంది ఏవిధంగా స్వీకరించి పరిష్కరిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

రెండేళ్లలో మందమర్రిలో ప్రతి కాలనీకి సీసీ రోడ్లు, డ్రైనేజీలు

మందమర్రి: నవంబర్ 25 (క్రైమ్ మిర్రర్): రానున్న రెండేళ్లలో మందమర్రి పట్టణంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. బుధవారం మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.93 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ రాజలింగుతో కలిసి ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 23వ వార్డులోని లక్ష్మీభవానీ కాలనీలో రూ. 58 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. 3వ వార్డులో ఖబ్రస్తాన్ వరకు రూ. 76 లక్షలతో చేపట్టనున్న అప్రోచ్ రోడ్డు, 19వ వార్డులో రూ. 59 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు, 2, 22వ వార్డుల్లో రూ. 52 లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యం ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకు వెళ్లినప్పుడే వారి సమస్యలు తెలుస్తాయని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నామని పేర్కొన్నారు. మందమర్రి ఏజెన్సీ ప్రాంతంలో ఉండటంతో ప్రభుత్వ భూముల కొరత కారణంగా పేదలకు ఇళ్ల కేటాయింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సింగరేణి సంస్థతో చర్చించి సుమారు ఏడు ఎకరాల భూమిని గుర్తించామని, అక్కడ ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద రూ. 3 కోట్లతో రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించామని, అర్హులను పారదర్శకంగా లాటరీ ద్వారా ఎంపిక చేసి ఇళ్లు కేటాయించామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రయత్నిస్తున్నామని, ఆర్‌కే ఓపెన్‌కాస్ట్ పరిధిలో కొత్త గని ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం టామ్‌కామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్మన్ భాష శిక్షణ తరగతులను మంత్రి సందర్శించారు. ఆరు నెలలుగా శిక్షణ పొందుతున్న యువతీ యువకులతో మాట్లాడి అభినందించారు.



బీ-1 స్థాయి పూర్తి చేసుకున్న వారు బీ-2 స్థాయి శిక్షణను కూడా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జర్మన్ భాషలో ప్రావీణ్యం, అవసరమైన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండేళ్లకు పైగా పని అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యమిస్తూ ఉద్యోగ నియామక ప్రక్రియ చేపడతామని పేర్కొన్నారు.

పట్టణ అభివృద్ధికి మరో రూ.15 కోట్లు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంత్రి ప్రత్యేక చొరవతో మందమర్రి పట్టణ అభివృద్ధికి అదనంగా రూ. 15 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వీటికి త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టిన పనులు పూర్తయ్యాయని, అమృత్ పథకం కింద అంతర్గత తాగునీటి పైపులైన్ల పనులు తుది దశకు చేరుకున్నాయని వివరించారు. ముల్కల్ల నుంచి గోదావరి నీటిని తీసుకువచ్చే పైపులైన్ మందమర్రి వరకు చేరుకుందని, కనెక్షన్ పనులు పూర్తయితే పట్టణంలో తాగునీటి సమస్య తీరుతుందని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, గృహ వసతి, రేషన్ కార్డులు, పెన్షన్లకు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలే యజమానులు.. ఎన్నుకోబడిన వారు సేవకులే!

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) : ఎన్నికల వేళ "నేను మీ సేవకుడిని" అంటూ ప్రజల ముందు చేతులు ముగించే కొందరు నేతలు.. గెలిచాక మాత్రం "నేను మీకు తెలియదా?" అన్నట్లు పాలకుల్లా పెత్తనం చెలాయిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య అసలు నిజాన్ని ప్రజల ముందు ఉంచుతోంది క్రైమ్ మిర్రర్.

రాజ్యాంగం ఏమంటోంది? చట్టం ఏం చెబుతోంది?

రాజ్యాంగమే పాలకుడు: మన దేశంలో ప్రజలను శాసించే రాజులు, పాలకులు లేరు. ఉన్నదల్లా ప్రజల తరఫున పనిచేసే ప్రజాప్రతినిధులు, ప్రజాసేవకులు మాత్రమే. ఈ దేశంలో ఏకైక పాలకుడు భారత రాజ్యాంగం మాత్రమే. పన్నుల సొమ్ముతో జీతం: వార్డు సభ్యుడి నుండి ప్రధానమంత్రి వరకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల జీతభత్యాలు ప్రజలు చెల్లించే పన్నుల సొమ్ము నుంచే వస్తాయి. కాబట్టి వారంతా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. న్యాయస్థానాల మాట: ప్రజాప్రతినిధులు ప్రజాసేవకుల పరిధిలోకి వస్తారని, ప్రజలకు సేవ చేయడానికే తప్ప అధికారం చూపడానికి కాదని చట్టాలు, న్యాయస్థానాల తీర్పులు స్పష్టం చేస్తున్నాయి.

ఓటు వేసేటప్పుడు సేవకులు.. గెలిచాక పాలకులా?

సేవకుడికి ఉండాల్సిన లక్షణాలు వినయం, జవాబుదారీతనం, ప్రజల్లో ఉండటం. కానీ కొందరు గెలిచాక అహంకారం, హంగు, ఆర్భాటాలతో ప్రజలకు దూరమవుతున్నారు. దీనికి ప్రధాన కారణం మనం ప్రశ్నించడం మానేయడమేనని విశ్లేషకులు చెబుతున్నారు. ?"ఎన్నుకోబడిన వారు పాలకులైతే అది మన అజ్ఞానం; ప్రజలు ప్రశ్నించే శక్తిగా మారితే అదే నిజమైన ప్రజాస్వామ్యం."

ప్రశ్నించడమే ఓటరు ఆయుధం:

వార్డు సభ్యుడి నుండి ప్రధాని వరకు అందరికీ బాధ్యత ప్రజల పట్లనే ఉండాలి. మన హక్కులను మనం తెలుసుకుని, తప్పులను నిలదీసి ప్రశ్నించినప్పుడే ఈ దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుంది.

ఇందిరమ్మ జీవిత భీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

వివరాలు పరిశీలించి, కుటుంబ సభ్యుల ఆమోదం అనంతరం ఆన్‌లైన్‌లో సమర్పించగానే మొబైల్‌కు సందేశంతో పాటు లింక్ వస్తుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం, కొత్త ఆసరా పెన్షన్ల మంజూరు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత బ్రేక్‌ఫాస్ట్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

గంగిపల్లికి నిధుల వరద.. ఐదుగురికి ఉద్యోగాలు

గంగిపల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గ్రామానికి 118 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 85 ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పాఠశాల అభివృద్ధికి రూ. 50 లక్షలు, గత ఏడాది రూ. 15 లక్షలు, ఈ ఏడాది మరో రూ. 15 లక్షల సీఎస్ఆర్ నిధులు మంజూరయ్యాయన్నారు. రూ. 1.57 కోట్లతో చేపట్టిన గంగిపల్లి-ఎల్కంటి పంచాయతీరాజ్ రహదారిని ప్రారంభించామని, గోదావరి సమీప శ్మశాన వాటిక రహదారి నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. జైపూర్ పవర్ ప్లాంట్‌లో గ్రామానికి చెందిన ఐదుగురికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, భవిష్యత్తులో 1,250 మెగావాట్ల నూతన విద్యుత్ ప్లాంట్ ప్రారంభమైనప్పుడు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రివ్యూలో సరిచూసుకోవాలి: కలెక్టర్

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. గంగిపల్లిలో సాచురేషన్ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. జైపూర్ మండలంలోని ఇతర పంచాయతీలతో పోలిస్తే ఇక్కడే అత్యధికంగా ఇండ్ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యమైన విద్య, సదుపాయాలు కల్పిస్తామన్నారు. రైతు భీమా, ఇతర వృత్తుల భీమా పథకాలు అందరికీ వర్తించని నేపథ్యంలో, అన్ని అర్హత కుటుంబాలకు వర్తించేలా ఈ సార్వత్రిక జీవిత భీమా పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. నమోదు సమయంలో కుటుంబ సభ్యులు, నామినీల వివరాలు, వాటాలను ప్రివ్యూలో జాగ్రత్తగా సరిచూసుకున్న తర్వాతే సమర్పించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా కొత్తగా 10,360 పెన్షన్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఎవరైనా మిగిలిపోతే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రక్ పార్క్ భూముల వేలాన్ని వెంటనే నిలిపివేయాలి

ఎమ్మెల్యే పిలుపుమేరకు వామపక్ష నాయకులతో కలిసి హెచ్ఎండిఏ కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ఎస్ శ్రేణులు



కూకట్ పల్లి, నవంబర్ 25 (క్రైమ్ మిర్రర్) : ప్రభుత్వం చేపట్టిన హుడా ట్రక్ పార్క్, హౌసింగ్ బోర్డు భూముల వేలం ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే లిమాధవరం కృష్ణారావు బుధవారం హెచ్ఎండిఏ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ హెచ్ఎండిఏ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం వద్ద ఉన్న పోలీసు నిర్బంధాన్ని ఛేదించుకుని లోపలికి వెళ్లిన ఆయన, అక్కడ సంబంధిత అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కార్యాలయ ఇన్‌వార్డు విభాగంలో హుడా ట్రక్ పార్క్ భూముల వేలాన్ని రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.



గడ్డిఅన్నారంలో ఎంబీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

ప్రారంభోత్సవానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: గడ్డిఅన్నారం కృష్ణవేణి నగర్‌లో మున్సిపల్ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంబీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. భాను చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు.ఆధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఎంబీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు అతిథులకు స్వాగతం పలికి, ఆసుపత్రి ఏర్పాట్లు, వైద్య సేవల లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్య రంగ ప్రముఖులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

గుండాల వికలాంగుల సేవా సంఘం మండల అధ్యక్షుడిగా ఇమ్మడి నటరాజ్ ఏకగ్రీవ ఎన్నిక!

నూతన మండల కార్యవర్గం ఏర్పాటు.. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- గుండాల మండల వికలాంగుల సేవా సంఘానికి నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలనే లక్ష్యంతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఇమ్మడి నటరాజ్, ప్రధాన కార్యదర్శిగా చేగురి నర్సింహా, కోశాధికారిగా సర్జనం మధు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా సోమలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులుగా జవ్వాజి మహేందర్, కచ్చిగళ్ల మధు, ఉపాధ్యక్షులుగా సింగారం రమేష్, కందాల రాజు, గౌరవ అధ్యక్షులుగా గన్న నర్సీరెడ్డి, బోనాసి కొండయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం వికలాంగుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేయాలని నిర్ణయించింది. వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం పోరాడాలని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

బీజేవైఎం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా జోగేశ్వర్ రావు నియామక

- **నిరుద్యోగ యువత, ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం**
- **పదవి అలంకారం కాదు, పార్టీ అప్పగించిన బాధ్యత**
- **పార్టీ అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తా : జోగేంద్ర**



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ యువమోర్చాలో చురుకైన కార్యకర్తగా కొనసాగుతున్న మహాదేవపూర్ మండలం అంబటిపెల్లి గ్రామానికి చెందిన లింగంపెల్లి జోగేశ్వర్ రావుకు పార్టీలో కీలక బాధ్యత లభించింది. బీజేవైఎం (భారతీయ జనతా యువమోర్చా) పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆయన నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, గతంలో నిర్వహించిన బాధ్యతలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఈ నియామకాన్ని చేపట్టింది. చిన్న వయసు నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేసిన జోగేశ్వర్ రావు, అనంతరం బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ క్రమంలో పార్టీ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ యువతలో గుర్తింపు పొందారు.

నాయకత్వానికి కృతజ్ఞతలు.. బాధ్యతకు కట్టుబడి ఉంటా

తన నియామకంపై జోగేశ్వర్ రావు స్పందిస్తూ, తనపై నమ్మకం ఉంచి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన బీజేపీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్ల నారాయణ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు రామగిరి అఖిల్, మహాదేవపూర్ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ కుమార్‌తో పాటు యువమోర్చా కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. యువతను సంఘటితం చేసి, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమవుతున్న తీరుపై, నిరుద్యోగ యువత సమస్యలపై, ప్రజా సమస్యలపై బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. యువతకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు.

అచ్చంపేట బహిరంగ సభను విజయవంతం చేయాలి: ఎంపీ డాక్టర్ మల్లు రవి

- **నేడు మద్దిమడుగులో రూ.12 కోట్లతో సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి భూమి పూజ**
- **అచ్చంపేటలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం**
- **4.72 లక్షల కొత్త చేయూత పెన్షన్లు, కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం**



క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు.: ఈ నెల 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభకు ప్రజలు, గిరిజనులు, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పిలుపునిచ్చారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పోతుగంటి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నవంబర్ 26న మద్దిమడుగు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం, గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు (రూ. 12 కోట్ల వ్యయంతో) భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అచ్చంపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి రూ. 100 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని చెప్పారు.అచ్చంపేట సభ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన సుమారు 4.72 లక్షల చేయూత పెన్షన్ల నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభిస్తారని ఎంపీ పేర్కొన్నారు. అలాగే చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు. బలహీన వర్గాలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ నాయకులు మధుసూదన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చేగురి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాటా నరసింహ, మాజీ మండల అధ్యక్షుడు బీచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ రాజు, సర్పంచులు రవి, ఉప సర్పంచ్ లకుపతి నాయక్, హిరాసింగ్, దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి విక్రాంత్, పట్టణ అధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్, వర్కింగ్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు బాలరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇక్బాల్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నాయకులు జాంగిర్ అలీ, రామ్, చెన్నయ్య, మోహన్ నాయక్, లక్ష్మణ్, మణి పవన్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో భారీగా గంజాయి పట్టివేత.. నిందితుడు అరెస్ట్

- 5.935 కిలోల గంజాయి, ద్విచక్ర వాహనం స్వాధీనం
- ఒడిశా నుంచి తెచ్చి హైదరాబాద్ పరిసరాల్లో విక్రయం
- వివరాలు వెల్లడించిన కడ్తాల్ సీఐ వి. సైదిరెడ్డి



క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు కడ్తాల్: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ యువకుడిని కడ్తాల్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు 6 కిలోల (5.935 కిలోలు) గంజాయితో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.కడ్తాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి. సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ బి. చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి కడ్తాల్ మండలం మైసిగండి గ్రామ శివారులోని ఎంఆర్‌జీ గార్డెన్ సమీపంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో యమహా ఫాసినో ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వెళ్తున్న నల్గొండ జిల్లా లోక్యా తండాకు చెందిన ధనావత్ వెంకటేష్ (26)ను అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. అతని వద్ద ఉన్న బ్యాగులో ఐదు కవర్లలో ప్యాక్ చేసిన 5.935 కిలోల గంజాయి లభించింది.పోలీసుల విచారణలో నిందితుడు ఒడిశా రాష్ట్రం నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. గంజాయితో పాటు నిందితుడి సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనం, డిజిటల్ వెయింగ్ మెషీన్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితుడిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచగా రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు.సిఐ ఈ సందర్భంగా కడ్తాల్ సీఐ వి. సైదిరెడ్డి మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

బీరంగూడలో బీజేపీ పార్టీలోకి వలసలు

- ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరికలు
- ఎన్నారై కాలనీలో పలువురు మహిళలు, నాయకులు బీజేపీలో చేరిక
- గోదావరి అంజిరెడ్డి సమక్షంలో కాషాయ కండువాలు
- డివిజన్‌లో కమలం జెండా ఎగరడమే లక్ష్యం: ఈర్ల రాజు ముదిరాజ్



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 25: పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మండలం బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్నారై కాలనీలో భారతీయ జనతా పార్టీకి భారీ ఆదరణ లభించింది. ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, మహిళలు బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో కాషాయ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తులసి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. బీరంగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా ఈర్ల రాజు ముదిరాజ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం గోదావరి అంజిరెడ్డి తొలిసారిగా డివిజన్‌కు రావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం, నాయకత్వ అవకాశాలు కల్పిస్తున్న పార్టీ బీజేపీ అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారని, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ముస్లిం మహిళల హక్కులు, ఆత్మగౌరవం కోసం ట్రిపుల్ తలాక్‌పై చట్టం తీసుకువచ్చిన ఘనత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. మహిళలు కేవలం ఓటర్లుగా కాకుండా నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. మహిళలు రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాలని అన్నారు. ఎన్నారై కాలనీకి చెందిన తులసికి జిల్లా మహిళా మోర్చాలో బాధ్యతలు కల్పించిన గోదావరి అంజిరెడ్డికి అభినందనలు తెలిపారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ మండలం పటాన్‌చెరు నియోజకవర్గంలో బీజేపీకి వెన్నెముక లాంటిదని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో లక్షా ఐదువేలకుపైగా ఓట్లతో బీజేపీకి ప్రజలు మద్దతు పలికారని గుర్తుచేశారు. గోదావరి అంజిరెడ్డి నాయకత్వంలో పార్టీ మహిళా కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారని కొనియాడారు. బీరంగూడ డివిజన్‌లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి కాలనీలో బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. రాబోయే రోజుల్లో బీరంగూడ డివిజన్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తులసి మాట్లాడుతూ.. తమ కాలనీకి గోదావరి అంజిరెడ్డి రావడం, మహిళా కార్యకర్తలను ప్రోత్సహించడం ఆనందంగా ఉందన్నారు. తనకు జిల్లా మహిళా మోర్చాలో బాధ్యత కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు కొత్త రమేష్, నాయకులు కొండా లక్ష్మణ్, ప్రవీణ్ యాదవ్, శ్రీకాంత్, శ్రవణ్, రమేష్ రెడ్డి, మహిళా నాయకులు పి. రాజలక్ష్మి, కె. సునీత, ఎం. సుమలత, కె. నవభారతి తదితరులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం : కొలను శంకర్ రెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో నశా ముక్త్ భారత్ ర్యాలీ లో బీజేపీ రాష్ట్ర కోపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి బృందం కిషన్ రెడ్డికి మద్దతుగా ర్యాలీలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత మాదక ద్రవ్యాలకు డ్రగ్స్, కొకైన్, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి నేతలు జిల్లా అధ్యక్షులు రాజ్‌పాల్ గౌడ్, అశోక్ , సురేందర్, సునీత, మల్లేష్, శ్రీనివాస్ ముదిరాజ్, మహేష్, శృతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పట్టణ అధ్యక్షులుగా పరిగి శ్రీనివాస్

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా మర్చిపోయింది.

తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు-దొడ్ల వెంకట్



క్రైమ్ మిర్రర్,సదాశివపేట:- సదాశివపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పట్టణ అధ్యక్షులుగా పరిగి శ్రీనివాస్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామూలు వ్యక్తులు కూడా పార్టీలో చేరి చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఒక తెలంగాణ ప్రజాశక్తి పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తామని, అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, తులం బంగారం ఇస్తామని ఇవ్వకపోవడం ఆశాస్పదంగా ఉందని ఇలా ఎన్నో పథకాలు ఇస్తామని చెప్పి మర్చిపోవడం దారుణమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నూతన పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, నవీన్, గాజుల కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వారాహి మెడికల్ స్టోర్స్ ప్రారంభం

క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన పిల్లలమర్రి ప్రశాంత్ ధర్మోజిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌ను గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పిల్లలమర్రి ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలకు అవసరమైన నమూనాల సేకరణ కోసం ఉచిత హోమ్ విజిట్ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామెర గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్ రావు, ఉపసర్పంచ్ పకీర్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, సామిడి సంధ్య, నాగరాజు రెడ్డి, అయితే రాజు, శారద, లింగస్వామి, రాచకొండ భార్గవ్, జంగం వెంకటమ్మ, అంజయ్య, ఇప్ప పుండరికం తదితరులు పాల్గొన్నారు.





దీక్షా దివస్ విజయవంతం చేద్దాం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29న కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈనెల 29 మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ లోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్లో దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, ఉద్యమకారుల కన్వీనర్ నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, సిద్ధల భరత్, జగన్మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ 550 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకే కేటాయించాలి...

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ డిమాండ్...

క్రైమ్ మిర్రర్ మియాపూర్ : మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూములను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల గుండె గణేష్ ముదిరాజ్ మరియు శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో 'లక్ష సంతకాల ప్రజాభిప్రాయ సేకరణ' కార్యక్రమం నిర్వహించబడింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం, మక్తా మహబూబ్ పేట్ డివిజన్‌లోని పోచమ్మ టెంపుల్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, మియాపూర్‌లోని 550 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని విక్రయించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించకుండా, స్థానిక ప్రజల అవసరాల కోసం వినియోగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మరియు పర్యావరణ పరిరక్షణ కోసం 200 ఎకరాల విస్తీర్ణంలో ఆక్సిజన్ పార్క్ ఏర్పాటు చేయాలని రవికుమార్ యాదవ్ ప్రతిపాదించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధుల వైఖరిపై ఆయన స్పందిస్తూ, అభివృద్ధి కోసమే పార్టీలు మారామని చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే మరియు మాజీ కార్పొరేటర్లు, ఈ ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాలని సవాల్ విసిరారు. ప్రజాభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ సంతకాల సేకరణ చేపట్టినట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

అనుచిత స్పర్శకు ధైర్యంగా 'నో' చెప్పాలి.. భయపడకుండా పెద్దలకు విషయం తెలియజేయాలి

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- విద్యార్థుల్లో వ్యక్తిగత భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు గుండాల మండలంలోని ఎంపీ యూపీఎస్ బండ కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉషశ్రీ విద్యార్థులకు పలు కీలక విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ.. మనకు ప్రేమ, ఆప్యాయత, సంతోషం, భద్రత కలిగించే స్పర్శను గుడ్ టచ్‌గా, భయం, అసౌకర్యం, బాధ కలిగించే స్పర్శను బ్యాడ్ టచ్‌గా గుర్తించాలని సూచించారు. తల్లిదండ్రులు, తాతయ్య, అమ్మమ్మలు ప్రేమగా కౌగిలించుకోవడం, స్నేహితులతో హై-ఫైవ్ ఇవ్వడం, అవసరమైన వైద్య పరీక్షలను పెద్దల సమక్షంలో నిర్వహించడం గుడ్ టచ్‌కు ఉదాహరణలని వివరించారు. అదేవిధంగా మన అనుమతి లేకుండా శరీరాన్ని తాకడం, ప్రైవేట్ భాగాలను తాకడం లేదా తాకమని బలవంతం చేయడం, వద్దని చెప్పినా ఇబ్బంది పెట్టడం, జరిగిన విషయాన్ని ఎవరికీ చెప్పవద్దంటూ రహస్యంగా ఉంచమని బెదిరించడం వంటివి బ్యాడ్ టచ్ పరిధిలోకి వస్తాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుచిత స్పర్శ ఎదురైతే



భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా 'వద్దు' అని చెప్పాలని, వెంటనే సురక్షితమైన ప్రదేశానికి వెళ్లాలని సూచించారు. జరిగిన విషయాన్ని ఏమాత్రం దాచకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలని తెలిపారు. పాఠశాలలోనే కాకుండా సమాజంలో కూడా ఎదురయ్యే అసాంఘిక చర్యల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు ఎర్ర సుధాకర్ సూచించారు. ప్రతి విద్యార్థి తన వ్యక్తిగత భద్రత పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీధర్, అనిల్ కుమార్, ఇన్‌స్ట్రక్టర్ మౌనిక, అంగన్‌వాడీ టీచర్ విక్టోరియా, వీవీలు పద్మ, సౌజన్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం

- మిత్రుడి కుటుంబానికి రూ.1.60 లక్షల ఆర్థిక సాయం
- అకాల మరణం చెందిన విష్ణు యాదవ్ కుటుంబానికి అండ ఎస్ఎస్సీ 2002 బ్యాచ్ మిత్రులు
- ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడి భవిష్యత్తు కోసం స్నేహితుల మానవీయ చేయూత

వనపర్తి నవంబర్ 25 క్రైమ్ మిర్రర్: స్నేహానికి మరణం లేదు.. ఆపదలో ఆదుకునే మిత్రుల అనుబంధానికి వెలకట్టలేం అనే విషయాన్ని ఎస్ఎస్సీ 2002 పానగల్ బ్యాచ్ స్నేహితులు నిరూపించారు. గోపులాపూర్ గ్రామానికి చెందిన తమ ఆత్మీయ మిత్రుడు విష్ణు యాదవ్ అకాల మరణంతో విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి రూ.1,60,000 ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. విష్ణు యాదవ్‌కు ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగపిల్లవాడు ఉన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబానికి ఆయన అకాల మరణం తీరని లోటుతో పాటు తీవ్ర ఆర్థిక భారాన్ని మిగిల్చింది. ఈ కష్ట సమయంలో చిన్నారుల భవిష్యత్తును, ముఖ్యంగా ఆడపిల్లల చదువు, ఉన్నత భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎస్-ఎస్సీ 2002 బ్యాచ్ మిత్రులంతా ఒక్కటయ్యారు. ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం అందించి మొత్తం రూ.1.60 లక్షలను కుటుంబానికి అందజేశారు. మిత్రుడు విష్ణు యాదవ్ మన మధ్య లేకపోయినా ఆయన కుటుంబానికి మేమున్నాం.. పిల్లల



భవిష్యత్తుకు మా వంతు అండగా ఉంటాం, అనే గొప్ప సంకల్పంతో స్నేహితులు ముందుకు రావడం పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో బి. చంద్రయుడు, కె. రాములు, ఎం. రాజు, ఎల్ల స్వామి, బాలరాజు గౌడ్, గణేష్, చౌటబెట్ల నాగరాజు, జమ్మాపురం శ్రీధర్, ఆకునోనిపల్లి సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన ఈ స్నేహితుల సేవాభావం నిజమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది.

డిసెంబర్ 4, 5 తేదీల్లో భువనగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు డిసెంబర్ 4, 5 తేదీలలో భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షణా తరగతులకు జిల్లా నలుమూలల నుండి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల,



సరళీకరణ విధానాల వల్ల వ్యవసాయ రంగం దెబ్బతిని, ఉపాధి కరువై వ్యవసాయ కూలీలు పట్టణాలకు వలస వెళ్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఆదాయ, ఆహార భద్రత కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న భూమి, కూలీ, విద్య, వైద్యం, ఉపాధి సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే పోరాటాలపై ఈ శిక్షణా తరగతుల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పెంటయ్య, నర్సింహ కోరారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, బహిరంగ సభా ప్రాంగణం, హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, పాదయాత్ర మార్గం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, వనపర్తి ఎస్.పి సునీత రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ముఖ్యమంత్రి భద్రతా అధికారులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని సూచించారు. సభా ప్రాంగణంలో ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అచ్చంపేట పట్టణంలోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభా ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. సభా వేదిక నిర్మాణం, ప్రజలు కూర్చునే ప్రాంతం, ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ మార్గాలు, వీఐపీలకు కేటాయించిన ప్రాంతాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సభకు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను కేటాయించాలని, వీఐపీల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, సభా ప్రాంగణం పరిసరాల్లో వాహనాల రద్దీని నియంత్రించాలని తెలిపారు. ప్రజలు సభకు చేరుకునే మార్గాల్లో అవసరమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విగ్రహం వద్ద పూలమాల సమర్పణకు అనువైన స్థలాన్ని సిద్ధం చేయాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్డులో ఉన్న ఆర్టీసీ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ స్థలాన్ని కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లకు సంబంధించి స్థలాన్ని సిద్ధం చేయడం, పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం, భద్రతాపరమైన జాగ్రత్తలు, హెలికాప్టర్ ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. హెలిప్యాడ్ పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని, ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే సమయంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి ముఖ్యమంత్రి కాన్వాయ్ బయలుదేరే మార్గాన్ని కూడా పరిశీలించి, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, హెలిప్యాడ్ నుంచి ముఖ్యమంత్రి కాన్వాయ్ ద్వారా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ కూడలికి చేరుకుని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్న ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు. అంబేద్కర్ కూడలి వద్ద భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకలకు అనుగుణంగా మార్గాన్ని సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అచ్చంపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళలకు పంపిణీ చేయాలని నిర్ణయించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని, అచ్చంపేట సభలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి చేతుల మీదుగా నిర్వహించడం ఈ సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన అచ్చంపేట పట్టణానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, దీనిని విజయవంతం చేయడంలో అధికార యంత్రాంగం కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కేవలం శాఖల వారీగా ఏర్పాట్లు చేయడమే కాకుండా ప్రజలతో మమేకమై వారి అవసరాలను గుర్తిస్తూ పనిచేయాలని కోరారు. సభకు వచ్చే మహిళలు, వృద్ధులు, యువత, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో అధికారులు



క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, అధికారులు ప్రజలతో మమేకమై పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సభా ప్రాంగణంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజలు సభకు చేరుకునే మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమం ముందస్తు ప్రణాళిక ప్రకారం సజావుగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు ఉండకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని ప్రభుత్వ విప్ సూచించారు..ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించే మార్గంలో పోలీసు సిబ్బందిని తగిన విధంగా మోహరించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ నాగరాజ్, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైటెక్ సిటీ లో ఘోర రోడ్డు ప్రమాదం..

బుల్లెట్ డివైడర్‌ను ఢీకొని యువతి మృతి.....

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైటెక్ సిటీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుల్లెట్ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్.ఐ. సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తేదీ 25.11.2026 న తెల్లవారుజామున సుమారు 01:45 గంటలకు హైటెక్ సిటీ, చిన్న పెద్దమ్మ టెంపుల్ సమీపంలోని సీఐఐ జంక్షన్ వద్ద ఈ ప్రమాదం జరిగింది ఈ ఘటనపై శ్రీ ఉల్లూరి సందీప్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, కొతిలి అక్షయ్ కుమార్ (28) మరియు అతని స్నేహితురాలు సుష్మా చౌదరి (28) 24/11.2026 అర్ధరాత్రి మాదాపూర్‌లోని వారి స్నేహితుడు ఉల్లూరి సందీప్ నివాసానికి వెళ్లి అక్కడ భోజనం చేశారు. మృతురాలు సుష్మా చౌదరి కొండాపూర్‌లోని ఓ పీజీ హాస్టల్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. అక్షయ్ కుమార్ కాజాగూడలోని ఒక ఎల్ఎల్ పీ కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగిగా ప్రొడక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అనంతరం 25.11.2026 తెల్లవారుజామున సుమారు 00:50 గంటలకు అక్షయ్ కుమార్ తన బుల్లెట్ మోటార్ సైకిల్ నంబర్ -ూూూ 31 ణ్ణ 6751 పై సుష్మా చౌదరిని వెనుక సీటులో కూర్చోబెట్టుకొని కొండాపూర్ వైపు బయలుదేరారు. సుమారు 01:00 గంటలకు సీ ఐ ఐ జంక్షన్ సమీపానికి చేరుకోగానే, అక్షయ్ కుమార్ మోటార్ సైకిల్‌ను నిర్లక్ష్యంగా నడపడంతో వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డు డివైడర్‌ను



ఢీకొని, అనంతరం డివైడర్ మధ్యలో ఉన్న చెట్టును ఢీకొన్నారు.ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న సుష్మా చౌదరి బైక్‌పై నుంచి కిందపడటంతో ఆమె తలకు మరియు ముఖానికి తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగింది. వెంటనే అక్కడ ఉన్న వారి సహాయంతో ఆమెను మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అదే రోజు తెల్లవారుజామున 01:25 గంటలకు ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఎస్.ఐ. సురేష్ కుమార్ తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

నాలుగో వార్డు కౌన్సిలర్ సుల్తాని సుజాత రాంబాబు



కోదాడ నవంబర్ 25(క్రైమ్ మిర్రర్): కోదాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుందని నాలుగో వార్డు కౌన్సిలర్ సుల్తాని సుజాత రాంబాబు అన్నారు. కోదాడ పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో తమ్మర హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తికి అనుకోని ఆపద ఎదురైనప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వారికి ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రతి కుటుంబానికి భద్రత కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ సుల్తాని సుజాత రాంబాబు కోరారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, పాల్వాయి స్రవంతి

మునుగోడు క్రైమ్ మిర్రర్: హైదరాబాద్‌లోని వేద కన్వెన్షన్ హాల్‌లో మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దాడి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా నాగోల్‌లోని పీబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన చండూరు మాజీ సబ్ రిజిస్ట్రార్ రమేష్ చంద్రారెడ్డి కుమార్తె వివాహ వేడుకకు పాల్వాయి స్రవంతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకల్లో పాల్వాయి వెంకట్ రెడ్డి, మేకల సంతోష్ రెడ్డి, మేకల శ్రీనివాస్ రెడ్డి, దుబ్బ రాజశేఖర్, సురిగి లింగస్వామి, రాకేష్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లాలో 27,893 మంది పట్టభద్ర ఓటర్లు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా విడుదల

డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ

వనపర్తి, నవంబర్ 25 క్రైమ్ మిర్రర్ : మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి వనపర్తి జిల్లా పరిధిలో ముసాయిదా పట్టభద్రుల ఓటరు జాబితాను నవంబర్ 25న ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో మొత్తం 27,893 మంది పట్టభద్ర ఓటర్లు నమోదయ్యారు. వీరిలో 17,385 మంది పురుషులు, 10,508 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో అర్హులైన పట్టభద్రులు తమ పేర్లు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జాబితాలో పేర్లు లేకపోయినా, పేర్లు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, అర్హత లేని పేర్లపై అభ్యంతరాలు ఉన్నా నిర్ణీత నమూనా దరఖాస్తుల ద్వారా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. గడువు ముగిసిన అనంతరం అందిన దరఖాస్తులను నిబంధనల



ప్రకారం పరిశీలించనున్నట్లు తెలిపారు. పట్టభద్రులందరూ ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి జాబితా వివరాలను తెలియజేశారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను వివరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి తదితర అధికారులు పాల్గొన్నారు.

ద్వంద్వ వైఖరి వీడి అభివృద్ధికి సహకరించండి : బోయపల్లి రాఘువేందర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు సమస్యలకు పరిష్కారం చూపకుండా, ఇప్పుడు గుర్రంగూడ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కాలనీల సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘువేందర్ రెడ్డి ప్రశ్నించారు. బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్‌గుల్ డివిజన్ కాలనీల్లో ఎన్నో ఏళ్లుగా రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు ఉన్నా, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోకుండా, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తుంటే విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని, అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నానని చెప్పిన మీరు, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి గుర్రంగూడతో పాటు నియోజకవర్గంలోని అనేక కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోయారని ప్రశ్నించారు. ఆ పదేళ్ల పాలనలో మహేశ్వరం నియోజకవర్గానికి మీరు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల విషయంలో వాస్తవాలు ప్రజలకు తెలియాలని, అల్మాస్‌గూడ అంబేద్కర్ సర్కిల్ నుంచి గుర్రంగూడ శివాలయం వరకు ప్రధాన రహదారి అభివృద్ధి కోసం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.20 కోట్లు, డ్రైనేజీ పనులకు రూ.80 లక్షలు, మొత్తం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు తాము నిరంతరం కృషి



చేశామని ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించి, ప్రజా ప్రభుత్వం ద్వారా ఈ నిధులు మంజూరయ్యేలా కీలకంగా పనిచేశామని, నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యే దశకు చేరుకున్న తర్వాత కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, తిరిగి అదే ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. 22ఏ జాబితాలో భూములు ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత భూములపై సమగ్ర విచారణ చేయిస్తామని, విచారణలో అర్హులైన బాధితుల భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉండాల్సినవి కావని నిర్ధారణ అయితే, వారికి న్యాయం జరిగేలా భూములపై హక్కులు తిరిగి కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ఇకనైనా ద్వంద్వ వైఖరి వీడి ప్రజా ప్రభుత్వ అభివృద్ధికి సహకరించాలని సబితా ఇంద్రారెడ్డి బోయపల్లి రాఘువేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

మాదాపూర్ లో 18వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

పౌల్ట్రీ రంగం రైతులకు వెన్నెముక....

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శ్రాజుహీా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే 18వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో - 2026 ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, శ్రాజుహీా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్, పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 25, 26, 27 తేదీలలో జరిగే ఈ ఎక్స్‌పోను మాదాపూర్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, పౌల్ట్రీ



రంగానికి ఇది చక్కటి వేదికగా నిలుస్తుందని అన్నారు. పౌల్ట్రీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులు, రైతు కూలీలకు ఎంతో ఉపయోగం జరుగుతోందని సీఎం తెలిపారు. రైతులు పండించే మొక్కజొన్న, సోయా లాంటి పంటలతో పాటు నూకలు, తౌడు వంటి బై ప్రొడక్టులను కొనుగోలు చేస్తూ రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు. గుడ్లు, కోళ్ల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని, యువశక్తికి ప్రొటీన్ అందించే పరిశ్రమగా పౌల్ట్రీ రంగం ఎదుగుతోందని అన్నారు. తెలంగాణలో ప్రతిరోజు 5.30 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతూ యువశక్తికి ప్రొటీన్ అందుతోందని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో వారంలో 3 గుడ్లు, మంచి చికెన్‌తో భోజనాలు పెట్టి పౌల్ట్రీ పరిశ్రమ సహకారంతో పౌష్టికాహారాన్ని అందించగలుగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలియచేశారు.

పాలమూరు ప్రయోజనాలను పణంగా పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రేవంత్ రెడ్డి పాలనలో నల్లమలకు తీరని అన్యాయం: ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

కృష్ణా జలాల తరలింపుపై సీఎం మౌనం ఎందుకు? **చెంచులకు పోడు పట్టాలు ఏవీ.. రూ.600 కోట్ల నిధుల లెక్కలు చెప్పాలి**



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వంగూరు): తెలంగాణ జలవనరులను ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణ ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్నారా అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బుధవారం వంగూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి తరలింపు జరుగుతున్నా అడ్డుకునేందుకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారా అని ప్రశ్నించారు.

అచ్చంపేట సాగునీటి ప్రాజెక్టులకు నిధులు సున్నా...

అచ్చంపేట నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం సాధించిన పురోగతి శూన్యమని విమర్శించారు. రైతులకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? రైతులకు నీళ్లు ఎప్పుడు అందిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

నల్లమల అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి...

పాలమూరు అభివృద్ధి పేరుతో కొండారెడ్డిపల్లి ఒక్క గ్రామానికే అభివృద్ధిని పరిమితం చేస్తారా అని ప్రశ్నించారు. నల్లమల ప్రాంతంలోని మిగతా గ్రామాల పరిస్థితి ఏమిటని నిలదీశారు. నల్లమల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.

చెంచు గిరిజనులకు పోడు పట్టాలేవీ?

అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. గిరిజనుల భూమి హక్కులు, జీవనోపాధి, సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గిరిపుత్రులకు 45 సోలార్ పంపుసెట్లు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం కేవలం 14 మాత్రమే పంపిణీ చేసిందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మిగిలిన 31 పంపుసెట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. నల్లమల అభివృద్ధికి రూ.600 కోట్లు కేటాయిస్తామని, ఐటీడీఏలో ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలకు సంబంధించిన జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధుల కేటాయింపు, వినియోగం, ఉద్యోగాల భర్తీ వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.నల్లమల, పాలమూరు ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వం దుందుభి వాగులో జరుగుతున్న ఇసుక దందాను మాత్రం అడ్డుకోవడం లేదని ఆరోపించారు. సహజ వనరులను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతిని అరికట్టాల్సిన ఏసీబీ అధికారులే లంచాలు అడుగుతున్నారనే ఆరోపణలు రావడం విడ్డూరమని, ఈ వ్యవహారాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

గురుకుల విద్యార్థుల మరణాలకు బాధ్యత ఎవరిది...?

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల మరణాల ఘటనలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సుమారు 150 మంది గురుకుల విద్యార్థుల మరణాల అంశంపై ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత, వసతులు, నాణ్యమైన ఆహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాలమూరు, నల్లమల ప్రాంతాలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదని ప్రవీణ్ కుమార్ అన్నారు. సాగునీరు, గిరిజన హక్కులు, యువత ఉపాధి, అభివృద్ధి నిధులు, విద్యార్థుల భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, మర్రి జనార్దన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గణేష్ రావు, కొమ్ము శ్రీనివాసులు, జాజుల సర్పంచ్ జిలకర కాశమ్మ, సత్యం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు: డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్

సీసీఏ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు

దండేపల్లి పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ



దండేపల్లి, నవంబరు 25 క్రైమ్ మిర్రర్: వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సీసీఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి రికార్డులు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ మౌనిక, సిబ్బందితో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు.

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల్లో సిబ్బంది ప్రతిరోజూ బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. వ్యాధుల ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. గర్భిణుల నమోదును వందశాతం పూర్తి చేయడంతోపాటు వైద్యాధికారులు స్వయంగా వారికి ఆరోగ్య పరీక్షలు చేయాలని సూచించారు.

ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

ప్రతి బుధ, శనివారాల్లో చిన్నారులు, గర్భిణులకు టీకాలు తప్పనిసరిగా వేయాలని, వివరాలను ఎప్పటికప్పుడు యూ-విన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. చిన్నారుల్లో కుష్ఠు వ్యాధి లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్య నిపుణుల వద్దకు పంపించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో 39 రకాల వైద్య సేవలపై వారానికోసారి సమీక్ష జరుగుతున్నందున నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిప్పకుర్తి సతీష్‌కు డీజీవీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ :



కమాన్‌పూర్: భారతీయ జనతా యువమోర్చా (డీజీవీ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా నియమితులైన చిప్పకుర్తి సతీష్ తన నియామకానికి సహకరించి, ప్రోత్సహించిన బీజేపీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుంచే జాతీయవాద భావజాలంతో ముందుకు సాగుతూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ూదీఎూ)లో క్రియాశీలకంగా పనిచేసిన చిప్పకుర్తి సతీష్, గతంలో ూదీఎూ కమాన్‌పూర్ మండల అధ్యక్షుడిగా, కేశవ్ నగర్ బాగ్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థి ఉద్యమం నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం నేడు భారతీయ జనతా యువమోర్చా పెద్దపల్లి జిల్లా కార్యదర్శి బాధ్యతల వరకు చేరుకోవడం విశేషం. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని సతీష్ పేర్కొన్నారు. యువతను బీజేపీ వైపు ఆకర్షించడంతో పాటు, యువమోర్చాను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను యువతలోకి, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రయాణంలో సహకరించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అందరి సహకారంతో యువమోర్చా అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని చిప్పకుర్తి సతీష్ వెల్లడించారు.

మంత్రి అడ్డూరి వ్యాఖ్యలను స్వీకరిస్తున్నాము చర్చకు సిద్ధమా?

మంత్రి లక్ష్మణ్ కుమార్ కు సవాల్ విసిరిన బిజెపి నాయకులు.

ఓటర్ల శుద్ధీకరణ అనేది నిరంతర ప్రక్రియ.

బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్..



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): బుగ్గారం:అధికారంలో ఉన్నన్ని రోజులు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని రాజకీయ స్వార్థంతో రాజ్యాంగ సవరణలు, ఎమర్జెన్సీ వంటి నిర్ణయాలతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసి నేడు రాజ్యాంగ రక్షణ గురించి కాంగ్రెస్ పార్టీ నేతలు నీతులు చెప్తే ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.బుగ్గారం మండల కేంద్రంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఓటర్ల శుద్ధీకరణ ప్రక్రియపై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ మంత్రి గారి వ్యాఖ్యలను తాము స్వీకరిస్తున్నామని జగిత్యాల జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతంలోని తండాలో అయినా గూడెంలో అయినా ఏఒక్క హరిజన,గిరిజన,ఆదివాసీల,బడుగు బలహీన వర్గాల అర్హులైన ఏ ఒక్కరి ఓటు బిజెపి తీసేసినట్లు రుజువు చేస్తే తాము దేనికైనా సిద్ధమని ఒకవేళ రుజువు చేయకపోతే శాసన సభ్యత్వానికి మంత్రి పదవికి రాజీనామా చేస్తారా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఎన్నికల సంఘం సహకరిస్తుందని పార్లమెంటులో రాహుల్ గాంధీ నిలదీస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ నుండి పారిపోయారని మంత్రి అడ్లూరి చేసిన వ్యాఖ్యలు దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ సర్ పై సుప్రీం కోర్టులో వేసిన ఫిర్యాదుపై ఆధారాలు చూపాలని రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిన సంగతి గుర్తుంచుకోవాలని